TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | మంగళవారం మే 19, 2026 | సంపుటి : 01 సంచిక : 110 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

# అమెరికా

## మినహాయింపులు లేకున్నా.

. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు




2లో

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



2లో

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల



మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్-1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్-1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు.

2లో..

# కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

## ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

### హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి





కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

2లో..

## అన్ని రాష్ట్రాల హైకోర్టులకు

# సీజేఐ సూచనలు



దిల్లీ: అన్ని రాష్ట్రాల హైకోర్టు సీజేలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచనలు చేశారు. కేసుల విచారణలో సుప్రీంకోర్టు అనుసరిస్తున్న విధానాన్ని పాటించాలని సూచించారు. సోమ, శుక్ర వారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేయాలన్నారు. ఇవాళ సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్‌లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగింది. కేసు విచారణ వర్చువల్‌గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. హైకోర్టుల్లోనూ ఇలాగే జరిగేలా చూడాలని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సీజేఐ.. గత శుక్రవారమే హైకోర్టుల సీజేలకు సూచనలు చేశామన్నారు.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్




దిల్లీ: భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. దిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ , యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సుకు లోకేశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందన్నారు. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని తాను బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు.

- భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని గ్లోబల్ భాగస్వామిగా తీర్చిదిద్దుతాం: నారా లోకేశ్
- దిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సులో ప్రసంగం
- భారత్-అమెరికా భాగస్వామ్యంలో తదుపరి కీలక రంగం న్యూక్లియర్ ఎనర్జీ అని వ్యాఖ్య
- ఏపీకి బలమైన పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, పవర్ ఇన్‌ఫ్రా ఉన్నాయని వెల్లడి
- విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం
- 6 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని వెల్లడింపు
- క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం



విశాఖపట్నం: గిరిజనుల సంరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి బాధితులకు అండగా.. విశాఖ కేజీహెచ్‌లో సెంటర్ ఆఫ్ కాంపిటెంట్ హిమోగ్లోబినోపతీస్ సెంటర్‌ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు.

2లో

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి




2లో

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత



2లో

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా




మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు.

- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు
- విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన

2లో

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు



2లో

## కనుమూరు దళిత మహిళా భూ సమస్యను - తిరువూరు తంగెళ్ల బీడు గుడి అక్రమ నిర్మాణ సమస్యను పరిష్కరించకపోతే - నిరాహార దీక్ష చేస్తా

### ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా వాసం!

**మన మహతి:ప్రతినిధి భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మే.19**





ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు. కనుమూరు మహిళా భూకబ్జా సమస్య పై తిరువూరు తంగెళ్ల బీడు గుడి అక్రమ నిర్మాణం సమస్య పై లోకల్ అధికారులు పరిష్కరించి సరైన సమాధానము సమాచారం,తెలపకపోతే మంగళవారం తిరువూరు నడిగడ్డ పై తిరువూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేయుటకు సిద్ధంగా ఉన్నానని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత్త,మెహర్ బాబా తెలిపారు. గంపలగూడెం దళిత మహిళా భూమిని కొందరు అగ్రవర్ణాలు రైతులు కబ్జా చేస్తే తాసిల్దారు వారు ఆ కబ్జాదారులకు కుమ్మక్కాస్తూ అనేక విధాలుగా దళిత మహిళను భయభ్రాంతులకు గురి చేస్తూ పి ఓ టి లెటర్ ఇస్తూ మరల కలెక్టర్ ను ఆశ్రయిస్తే ఇరువురికి నోటీసులు పంపించి అనంతరం జడ్జిమెంట్ ఇవ్వకుండానే జడ్జిమెంట్ ప్లేస్ లో బాధితురాలని డబ్బులు ఇప్పిస్తాను తీసుకో సరిసగం భూమి ఇస్తాను తీసుకో అంటూ లేకుంటే భూమి నేను స్వాధీనం చేసుకుంటాను అని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ చివరకి భూమిని నేను స్వాధీనం చేసుకున్నాను అని అబద్ధపు మాటలు చెప్పిన అనంతరం సామాజిక వేత్తగా భూమిలోకి వెళితే భూమిలో కబ్జాదారుడే ఉన్నాడు ఆ విషయంపై జర్నలిస్టుగా వార్త ప్రచురణ చేసి మరల రెవెన్యూ డివిజన్ అధికారిని మానవ హక్కుల పరిరక్షణ వేతగా ఆశ్రయిస్తే మరల తాసిల్దారి మందలించిన రెవెన్యూ డివిజన్ అధికారి కనుమూరు సచివాలయానికి కొందరు పెద్దలు రాగా ఆ మహిళ వాళ్లతో చెప్పుకొనగా మరల బేరసారాలు ఆ పెద్దలతో కూడా సగం ఇస్తాను అని చెబుతూ.ఆ మెహర్ బాబా తో వచ్చింది అందుకే నేను న్యాయం చేయలేదు అంటూ ఒక సామాజిక వేతను, ఒక జర్నలిస్టును,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నటువంటి మెహర్ బాబాను అవమానించిన తాసిల్దారుపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామాల్లో పేద సన్న కారు దళితులకు ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కబ్జాదారులకు దోచిపెడుతున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష, ప్రజాపక్ష,సామాజిక వేత్త,మెహర్ బాబా డిమాండ్ చేశారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ప్రారంభం

### యువజన, క్రీడల శాఖతో పాటు పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహణ

### జిల్లాలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు కార్యక్రమాలు కొనసాగింపు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 18**



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమాలలో భాగంగా ఈ వారం (మే 18 నుండి 23, 2026 వరకు) యువజన మరియు క్రీడల శాఖతో పాటు పర్యాటక శాఖ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఒ జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఐ. విజయ కుమారి తెలిపారు.

సోమవారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక అభివృద్ధి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అయూబ్ భాయ్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన

**హనుమకొండ జిల్లా మే 18 న్యూస్**



డిసిసి ఎస్టీ సెల్ చైర్మన్, పెద్దతండ గ్రామ సర్పంచ్ గూగులోత్ రవీందర్ నాయక్ వరంగల్ జిల్లా బాధ్యతలు చేపట్టిన ఆయుబ్ భాయ్ నీ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వంలో ప్రతి కార్యకర్త కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

మొదటి పేజీ తరువాయి

భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ

## డ్వాక్రా మహిళల ఆరోగ్య రక్షణ కోసమే “హెల్త్ మిషన్-100”

### టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

**సంగారెడ్డి, మే 18,మన మహతి న్యూస్:**





తెలంగాణలోని డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) మహిళల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం “హెల్త్ మిషన్-100” (100 రోజుల ఆరోగ్య మిషన్) అనే బృహత్తర కార్యక్రమం ద్వారా ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తుందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా గ్రామణాభివృద్ధి శాఖ, కంది మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లో కంది గ్రామ పిహెచ్సి లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో సాధారణంగా వచ్చే బిపి, సుగర్, థైరాయిడ్, రక్త హీనత వంటి 30 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతీ మహిళ కు క్యుఆర్ కోడ్ తో కూడిన “డిజిటల్ హెల్త్ కార్డ్” రూపొందించి ప్రభుత్వ పోర్టల్ లో భద్రపరుస్తారని వివరించారు. దీనివల్ల భవిష్యత్తు లో ఏ ఆసుపత్రికి వెళ్ళిన వారి పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలకు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమం లో కంది గ్రామ సర్పంచ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ ఖాన్, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా మినహాయింపులు లేకున్నా.

మొదటి పేజీ తరువాయి

దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగానే ముడి చమురు దిగుమతులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా, లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై తాజాగా స్పందించింది.

“రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలను సడలించినప్పుడూ మాస్కో నుంచి చమురు దిగమతి చేసుకున్నాం. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా.. లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడదు” అని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సోమవారం వెల్లడించారు. అలాగే, దేశంలో ముడిచమురు కొరత లేదని ఆమె స్పష్టం చేశారు.

ఇరాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగిన వేళ.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరపాలని గతంలో వెల్లడించింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో.. దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. మే నెలలో ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ సగటున రోజుకు 23 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకున్నట్లు కెప్లెర్ డేటా పేర్కొంది.

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

భారత్‌లో ఇంజినీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా ఏపీకి ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఏపీలో సువిశాలమైన తీరప్రాంతం, శక్తిమంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని.. ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు.

వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని.. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయని వివరించారు. డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునికీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల

మొదటి పేజీ తరువాయి

ఫేజ్-2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. ఏది పడితే అది మాట్లాడేస్తే ప్రజలు నమ్మరు. వైకాపా హయాంలో ఆర్టీసీని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచింది. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది” అని కొనకళ్ల నారాయణ వివరించారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ మిషన్ 2047లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3.77 కోట్ల వ్యయంతో వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి



తిరుమల: ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబుకు శక్తి ఇవ్వాలని ప్రార్థించినట్లు చెప్పారు. “రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడుతున్న మోదీ, పవన్‌కు కృతజ్ఞతలు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది” అని అనిత తెలిపారు.

అనంతరం తిరుపతిలోని సబ్ జైలును ఆమె పరిశీలించారు. గంజాయి సరఫరా, వాడకాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వీటి వెనుక ఎవరున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కారాగారంలో వసతులు, ఖైదీల భద్రతపై ఆరా తీశారు. నూతన జిల్లా జైలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపట్టామని, ఖైదీల్లో పరివర్తన కోసం సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించారు.

# దివ్యాంగులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.

**●టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.**

**సంగారెడ్డి, మే 18,మన మహతి న్యూస్ :**
ఆత్మస్థైర్యం తో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఎంతో మంది దివ్యాంగులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ు+××జ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్ర శిక్ష , ఎూవీ×జూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలను , వీల్ చైర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నిర్మలా



జగ్గారెడ్డి సూచించారు.
ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు సంగీతా మహేష్, యశోద , విద్యాశాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా పకడ్బందీగా గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని.జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత..

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
బక్రీద్ సందర్భంగా పకడ్బందీగా గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని ఎస్ ,పి వినీత్ కి వినతిపత్రం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్
సకల దేవతా స్వరూపం గోమాత. వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా పూజిస్తున్నాము. దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకుని పర్యావరణ పరిరక్షణ... వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం. అలాంటి గోవులను ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటున్నారు.
వేలాది టన్నుల గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 సంవత్సరంలో తెలంగాణ ప్రోహిబిషన్ అఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ ప్రెజర్వేషన్ యాక్ట్ 1977 ను అమలులోకి తెచ్చింది. ప్రస్తుతం ఈ చట్టం తెలంగాణలో అమలులో ఉంది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 48 నిబంధనలు కూడా గోరక్ష కోసం ఏర్పాటు చేసినవే. అయినప్పటికీ చట్టవిరుద్ధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా గోవధ జరుగుతోంది. బలిష్టంగా ఉన్న ఎద్దులనుకూడా వధిస్తున్నారు.ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా ఈ గోవధ మరీ రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గో ప్రేమికులు, గోరక్ష సంస్థలు అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు పట్టించుకోవడం లేదు. కనుక ఇప్పటికైనా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని



కోరుతున్నాము.ప్రధాన డిమాండ్లు1. రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ శాలలను తక్షణం మూసివేయాలి.2. ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలి.3. ప్రస్తుతం గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలి.4. ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోశాలలను ఏర్పాటు చేయాలి5. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలి.6. గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు మరియు గోపోషకులకు తగిన ప్రోత్సాహకాలను అందించాలి.7. బక్రీద్ సందర్భంగా గోరక్షకులు ఆవులు పట్టుకొని పోలీసులకు తెలియజేసే విధంగా గోరక్షకులకు గుర్తింపుపత్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.8. భాగ్యనగర్ బోరబండలోని బబ్బిగూడ, నార్సింగి మొదలైన స్థలాల్లో నిర్వహిస్తున్న పశువుల సంతలను తక్షణమే .9. వెంటనే భాగ్యనగర్ తో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల శివారులలో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమంగా తరలింపబడుతున్న గో సంతతిని రక్షించటమే గాకుండా రవాణా కొరకు ఉపయోగిస్తున్న ట్రక్కులను సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి.10. రక్షింపబడిన గో సంతతి పోషణ కొరకు ప్రభుత్వమే పశుశాలలను (క్యాటిల్ పాండ్స్ ) ఏర్పాటు చేయాలి.11. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ డబ్ల్యూ పి. నా . 15948 జి.ఓ 2021 వెంటనే అమలు చేయాలి.12. చట్టం కళ్లు గప్పి సాగిస్తున్న గోసంతతి అక్రమ రవాణను అరికట్టాలి, ఆటోలు, లారీలతోపాటు క్లోజుడు కంటైనర్లలో తరలిస్తున్న మాఫియా పై చర్యలు చేపట్టాలి.13. ఆరోగ్యకరమైన పశువులను వధించకూడదని చట్టం చెబుతున్నా ఆవులతో పాటు ఆరోగ్యకరంగా వున్న ఎద్దులు, లేగ దూడలను వధించడం అటువంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.14. ప్రభుత్వ అనుమతులు లేని వందలాది కభేళాలను మూసివేయాలి.15. జన సమూహాల మధ్య పశుకళేబరాల నుండి నూనె, టీ పొడి లాంటివి తయారు చేసే కర్మాగారాలను మూసేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.16. గ్రామాలలో దేవాలయాలకు వదిలేసిన గో సంతతిని వేలం పాట ద్వారా అన్యమతస్తులకు అమ్మడం హిందువుల మనోభావాలకు భంగం కాబట్టి ఆ వేలం పాటను నిలిపివేయాలి.పై డిమాండ్ల పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి విభాగం, విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేస్తోంది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా గో రక్షక్ మీస్కిన్ సందీప్ విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు మురళి బటడ్ నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సంపంగి కృష్ణ మనసాని గిరీష్ రాజశేఖర్ రవికుమార్ గౌడ్ బజరంగ్,జిల్లా కన్వీనర్ శ్రావణ్ జిల్లా బజరంగ్ దళ్ కో-కన్వీనర్ భీమేష్, నీరటి వెంకటేష్ ఆకాష్ అరవింద్ శ్రీనివాస్ చక్రి బాలరాజు భరత్ కుమార్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘట్‌కేసర్ హెచ్‌పీసీఎల్‌లో ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ బృందాల విన్యాసం

**●ఫ్లాష్ ఫైర్ ఘటనను ఊహించి సహాయక చర్యల ప్రదర్శన -- విపత్తు నిర్వహణపై అధికారుల అవగాహన**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మే 18**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని హిందుస్థాన్ పెట్రోల్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో సోమవారం పరిశ్రమల అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.
హెచ్‌పీసీఎల్‌లో ఒక ట్యాంక్ నుంచి మరొక ట్యాంక్‌కు ఆయిల్ మార్పిడి చేస్తున్న సమయంలో ఆయిల్ ఓవర్‌ఫ్లో



కావడంతో ఫ్లాష్ ఫైర్ జరిగినట్లు ఊహించి ప్రమాద నివారణ చర్యలను ప్రదర్శించారు. ప్రమాదాన్ని గుర్తించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించగా, అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్, ఆర్‌డీఎఫ్, మెడికల్, ఫైర్, పోలీస్, ట్రాఫిక్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తదితర శాఖల బృందాలు సంఘటనా



స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.
అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శాఖల మధ్య సమన్వయం, ప్రమాద తీవ్రతను తగ్గించే చర్యలపై ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జీహెచ్‌ఎంసీ, లాజిస్టిక్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమాచార శాఖ మీడియా పాయింట్ ఏర్పాటు చేసి ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో భాగస్వామ్యమైంది.

# జవహర్‌నగర్‌లో రాంగ్‌రూట్ వాహనదారులపై స్పెషల్ డ్రైవ్

**●రాంగ్‌రూట్ డ్రైవింగ్‌కు చెక్**
**●ఒక్కరోజే 400కు పైగా చలాన్లు.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 18**
మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో వ్యతిరేక దిశలో వాహనాలు నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం, బాలాజీ నగర్ ప్రాంతాల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులపై భారీగా చలాన్లు విధించారు.
ఈ ఒక్కరోజే 400కు పైగా వాహనదారులపై చలాన్లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బైక్‌లతో పాటు ఆటోలు, కార్లు కూడా వ్యతిరేక దిశలో నడపడం గమనార్హమని పేర్కొన్నారు.
రాంగ్‌రూట్‌లో వాహనం నడపడం వల్ల వాహనదారుడికే కాకుండా సరైన దిశలో వచ్చే ఇతరులకు కూడా




ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.
వ్యతిరేక దిశలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురైతే వాహన



బీమా, గాయాల బీమా క్లెయిమ్‌లు వర్తించవని, ప్రాణనష్టం జరిగినా కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ ప్రయోజనాలు లభించవని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ ప్రమాదానికి కారణమైతే శిక్షార్హమైన నరహత్య కేసులు కూడా నమోదు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.
కొద్దిగా దూరం ఎక్కువైనా సరైన దిశలోనే వాహనాలు నడపాలని, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ కుటుంబాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు.
ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్సై ఇంద్రారెడ్డి, ఎస్సై జోజి తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను జవహర్‌నగర్ ట్రాఫిక్ సీఐ శివశంకర్ వెల్లడించారు

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**●122 దరఖాస్తుల స్వీకరణ -- సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచన**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 18**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రావతితో కలిసి అదనపు కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 122 దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలు పడి ప్రజావాణికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని సూచించారు.
అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తులకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా, వివరంగా తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామంలో 19వ తేదీ మంగళవారం రోజు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి, రుద్రసముద్రం సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో రుద్ర సముద్రం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మక్తల్ మండలంలోని రుద్ర సముద్రం పరిసర ప్రాంతాల ప్రజలు... ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలున్న వారికి వైద్యులు సూచించిన మేరకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచిత భోజన, రవాణా ఖర్చులు, ఉచిత మందులను సైతం అందజేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రి.ఆదేశాలతో.11.వార్డులో కొత్త బోర్ మోటార్లు అమర్చి నీటి సరఫరా పునరుద్ధరణ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ పట్టణంలోని 11వార్డు పరిధిలోని బుర్హన్ గడ్డ, రెడ్డి నగర్ వీధిలో పాత బోర్ మోటర్లు చెడిపోవడంతో నీటి సమస్య తీవ్రంగా వేధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసుల ఫిర్యాదుతో స్పందించిన వార్డు కౌన్సిలర్ నహీదా బేగం, మంజూర్ ఇలాహి వెంటనే మున్సిపాలిటీ ప్రత్యేక నిధులతో కొత్త బోర్ మోటార్లు అమర్చి ప్రజలకు



నీటి సరఫరా పునరుద్ధరించారు. కాలనీలో ఏర్పడిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన కౌన్సిలర్ నహీదా బేగం కి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంజూర్ ఇలాహి,రఫీ, రహీం, షాబుద్దీన్ , వాసీమ్, ఎన్ ఎస్ యు ఐ. అఫ్రోజ్, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గున్నారు

# భౌతిక శాస్త్రంలో రవి వర్మకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి, మే 18,మన మహతి న్యూస్ :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఐ.ఎస్. రవి వర్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోకాంపోజిట్ పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్లలో సోడియం అయాన్ ప్రసరణ యంత్రాంగం యొక్క అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.
ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రమేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.
డాక్టర్ రవి వర్మ పరిశోధన తదుపరి తరం శక్తి నిల్వ వినియోగం కోసం అధునాతన నానోకాంపోజిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ ఫిల్మ్ ల అభివృద్ధిపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనంలో చీ్బూఖీ6 లవణం, ఇథలీన్ కార్బోనేట్ ప్లాస్టిసైజర్, చూశ్రీ2ూ3, నానోఫిల్లర్ ను చేర్చిన పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్ వ్యవస్థను సంశ్లేషణ చేయడం ద్వారా గది ఉష్ణోగ్రత వద్ద మెరుగైన అయానిక వాహకతనసాధించారన్నారు.



ఈ పరిశోధనలో, ఖీ×=, ఱూజ, ాజువీ, శ=ఱ, ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన లక్షణీకరణ పద్ధతులను ఉపయోగించి, అభివృద్ధి చేసిన ఫిల్మ్ ల యొక్క నిర్మాణాత్మక, విద్యుత్, విద్యుద్వాహక, విద్యుత్ రసాయన ధర్మాలను అన్వేషించినట్టు తెలిపారు. సురక్షితమైన, అధిక పనితీరు గల సాలిడ్-స్టేట్ సోడియం-అయాన్ బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థలు, సూపర్ కెపాసిటర్లు, ఫ్యూయల్ సెల్స్, ఎలక్ట్రోక్రోమిక్ పరికరాలు, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ లో ఈ పదార్థాన్నిఉపయోగించడానికి బలమైన సామర్థ్యం ఉందని ఈ పరిశోధన ఫలితాలు నిరూపిస్తున్నాయని వివరించారు. భవిష్యత్ శక్తి సాంకేతికతల కోసం సమర్థవంతమైన, సుస్థిరమైన సాలిడ్-స్టేట్ ఎలక్ట్రోకెమికల్ పరికరాల అభివృద్ధికి ఈ అధ్యయనం గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు.
డాక్టర్ రవి వర్మ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వజ్రోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న మామిడి ప్రదర్శన.

**సంగారెడ్డి, మే 17, మన మహతి న్యూస్ :**
ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహక పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల విస్తీర్ణాన్ని పెంచుతూ అధిక ఆదాయం పొందాలని హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు.
ఆదివారం సంగారెడ్డిలోని ఫల పరిశోధన కేంద్రంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, కార్యక్రమాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శనను పరిశీలించారు.
వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫల పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో వివిధ రకాల మామిడి పండ్లను ప్రదర్శించగా, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల విస్తీర్ణం పెంపు కోసం రైతులకు అనేక ప్రోత్సాహక పథకాలు




అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు విస్తరణ ద్వారా అధిక ఆదాయం పొందాలని సూచించారు.
జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో సుమారు 16 వేల ఎకరాల్లో మామిడి సాగు జరుగుతోందని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ నాణ్యమైన మామిడి పండ్ల ఉత్పత్తి చేపడితే విదేశాలకు ఎగుమతులు చేసి అధిక లాభాలు పొందవచ్చన్నారు.
ఉత్తమ దిగుబడుల సాధనకు నాణ్యమైన మొక్కలు ఎంతో అవసరమని పేర్కొంటూ, ఫల పరిశోధన కేంద్రం ప్రతి



సంవత్సరం సుమారు రెండు లక్షల నాణ్యమైన మొక్కలను సంగారెడ్డి జిల్లా రైతులకు అందజేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఫల పరిశోధన కేంద్రం ఒక విలువైన ఆస్తిగా నిలుస్తోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పి. సురేష్, డాక్టర్ కె. వెంకటలక్ష్మి, డాక్టర్ బాబు, డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, శాస్త్రవేత్తలు మౌనిక, నవీన్, నితీష్ కుమార్, ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణాధికారులు, డ్రిప్ మరియు గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.

- **ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు.**

**సంగారెడ్డి, మే 18,మన మహతి న్యూస్ :**
కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., మరియు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్., సందర్శించారు.
ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో



ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.



పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

# యువతను క్రీడల్లో రాణించి రాష్ట్రానికి గర్వకారణం కావాలి : మంత్రి వాకిటి శ్రీహరి

**మన మహతి న్యూస్ ప్రతినిధి.**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్" కార్యక్రమాలు యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మే 18 నుండి 23 వరకు నిర్వహిస్తున్న క్రీడా మరియు యువజన వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.




## మంత్రి వాకిటి శ్రీహరి గారి స్పీచ్ పాయింట్స్. ...

యువత శక్తి దేశ భవిష్యత్తుకు పునాది. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయి. యువత మత్తు వదలి మైదానాలు చేరాలి యువత తమ ఆలోచన విధానం మార్చుకోవాలి. క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలిగత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగి పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఓడిపోతే మళ్ళీ గెలిచేలా చేసేది ఒక్క క్రీడల్లోనే సాధ్యం ప్రతీ రోజు ఓ రెండు గంటలు గ్రౌండ్ లో ఉండేలా కృషి చేయాలి క్రీడల్లో క్రమశిక్షణ చాలా అవసరం క్రీడలపై ఆశ,శ్వాస, ధ్యాస ఉండాలి అప్పుడే క్రీడల్లో రానించగల్గుతారు.140 కోట్ల జనాభా ఉన్న మన భారతదేశానికి ఒలంపిక్స్ లో రావాల్సినన్ని పతకాలు రాకపోవడం శోచనీయం తెలంగాణ రాష్ట్రశీ కన్నా చిన్నవైన సౌత్ కొరియా లాంటి దేశాలు ఒలంపిక్స్ లో గణనీయమైన పథకాలు సాధిస్తున్నాయి గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీసే ప్రయత్నంలో సీఎం కప్ నిర్వహించి జాతీయస్థాయిలో ఆదే విధంగా చర్యలు తీసుకున్నాం తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి



రాష్ట్ర ప్రతిష్టను పెంపొందించాలి.రాష్ట్ర ప్రభుత్వం యువత మరియు క్రీడాకారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాము. యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి వారోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయి .ప్రతి యువకుడు క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, సాట్స్ ఎండీ సోనీబాలా దేవి, అధికారులు, క్రీడాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు ,పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం.

- **ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ**
- **ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిఎస్.హెచ్.ఓ.ల కు సూచనలు.**



**సంగారెడ్డి, మే 18,మన మహతి న్యూస్ :**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా, తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# చారిత్రక కేంద్రంగా ముడుమాల్ నిలువురాళ్లు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక.



**మన మహతి న్యూస్ ప్రతినిధి**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గశీ కృష్ణా మండలం ముడుమాల్ నిలువురాళ్లను సోమవారం కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సందర్శించారు. ఈ చారిత్రక కట్టడాలకు యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకే గర్వకారణమన్నారు. 4వేల ఏళ్ల క్రితమే ఎలాంటి సాంకేతికత లేకుండా ఖగోళ, వాతావరణ మార్పులను అంచనా వేసిన ఆదిమానవుల పరిజ్ఞానం అద్భుతమన్నారు. ఈ చారిత్రక సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.

# తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు శ్రీమతి నూనవత్ రాధ





**హైదరాబాద్ జిల్లా మే 18 న్యూస్**
ఈ నెల 21వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ మరియు సభ్యురాలుగా వారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా పశుసంవర్ధక శాఖ క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి ని కలిసి ఆహ్వానించడం జరిగింది.మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళా సాధికారతకు మహిళా కమిషన్ చేసే కృషిలో మంత్రివర్యుల ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం.వారితోపాటు మహిళా కమిషన్ సభ్యురాలు తదితరులు యూత్ నాయకులు బీరెల్లి రజిని కుమార్ పాల్గొన్నారు




# కాఫీకప్పులో తుఫాన్

## కురుప్పులో విజయ్ అంటూ..ప్రచారం

సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు. పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

# వచ్చే ఏడాది శక్తిశాలిని?


మడాక్ హారర్ కామెడీ యూనివర్స్ ఫ్రాంచైజీ భాగంలో రాబోతున్న తదుపరి చిత్రం 'శక్తి శాలిని'. 'సైయారా' సినిమా విజయంతో బాలీవుడ్‌లో మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కథానాయిక అనీత్ పడ్డా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని వచ్చే ఏడాది జనవరిలో థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రణాళిక చేస్తోందట చిత్రబృందం. ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ ముంగింపు దశలో ఉందని.. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనుందని తెలిసింది. అనీత్ పడ్డా ఈ చిత్రంలో ద్విపాత్రాభినయంలో కనిపించనుందని సమాచారం. మంచి, చెడుల మధ్య జరిగే శాశ్వత పోరాటం చుట్టూ ఈ చిత్రం తిరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ ఫ్రాంచైజీని మునుపటి కంటే గాఢమైన కథాంశంతో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారట.



# పెద్దికి సెన్సార్ క్లీయరెన్స్

## 3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం


రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు




3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.

# కేన్స్‌లో అదితి మెరుపులు

ఫ్యాషన్, సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే కేన్స్ చిత్రోత్సవాలు సినీతారల సందడిల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు భారతీయ నాయికలు ఈ వేడుకలో తళుక్కున మెరిసి ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగానే తాజాగా కథానాయిక అదితీ రావ్ హైదరీ కేన్స్ వేడుకలో అడుగుపెట్టింది. గౌను ధరించి రెడ్‌కార్పెట్‌పై హొయలొలికించి.. సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది అదితి. ఈ నేపథ్యంలోనే 'మేము దీనికి పూర్తిగా అర్హులం. కేన్స్ స్టేట్ ఆఫ్ మైండ్' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుందామె. ఇక సినిమాల విషయానికొస్తే.. 'ఓ సాథి రే', 'పరివారిక్ మనురంజన్' లాంటి చిత్రాలతో బిజీగా ఉంది అదితి.



## కొరటాల, బాలయ్య కాంబో

# ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు



చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. దేవర తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ విషయంలో ఆయన చాలా సమయం తీసుకుని కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. బాలయ్య ఇప్పటికే వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉండగా, కొరటాల శివతో మొదటిసారి జతకట్టడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com